విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, మే 2024

అభివృద్ధిని చూసి ఓటేయండి : గంగుల నాని

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో తాను చేసిన మంచిని, అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించాలని శాసనసభ్యులు, ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి గంగుల నాని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలో గంగుల నాని రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, గంగుల భరత్ రెడ్డి, గంగుల సుదర్శన్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు శీలం సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ఒకప్పుడు ఆళ్లగడ్డ భయం గుప్పెట్లో ఉండే దన్నారు. వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాలంటేనే భయపడేవారన్నారు. తమ హయాంలో భయం గుప్పెటను తొలగించుకుని ఆళ్లగడ్డ ప్రశాంతంగా ఉందన్నారు. పట్టణంలో 2019 లో తాను ఎమ్మెల్యే అయ్యాక మున్సిపాలిటీ పరిధిలో 265 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు, 24 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. 111 కోట్లతో తాగునీటి సురక్ష పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. 50 పడకల ఆసుపత్రి, పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేశామన్నారు. పెన్షనర్లకు రెండు సెంట్ల స్థలం ఇచ్చామన్నారు. అహోబిలం ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించే కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. చేసిన మంచి పనులు చూసి మరొకసారి తనను ఆశీర్వదించాలన్నారు. తాలూకా బీజేపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మంచి పనులు చేసే వారికి ఓటు వేయాలన్నారు. ఈ రోడ్ షోలో కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైకాపా నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రమేష్ గౌడ్, గంగుల విజయసింహారెడ్డి పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడొద్దు : కోట్ల సుజాతమ్మ

విశాలాంధ్ర – డోన్ : వైసీపీ బెదిరింపులకు బయపడొద్దని, తాను అండగా ఉంటానని, అధికారం వచ్చిన తర్వాత వారి భరతం పాడతానని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. టీడీపీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల ప్రకాష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం డోన్ మండలం పరిధిలోని నక్కల వాగుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైసీపీ నాయకుల అరాచకాలు అధికమయ్యాయని, అరాచకాలకు సమయం ముగిసిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రానుందని, డోన్‌లో కోట్ల గెలవ బోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో అందరికి న్యాయం జరుగుతుందన్నారు. అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం తాడూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బత్తిన రామలింగన్న, రామన్న, ఆంజినయ్య, నాగేంద్ర, సోమశేఖర్, చంద్రశేఖర్, జగన్నాథం, మల్లికార్జున, జనార్దన్, అశోక్, మహేష్, శివ రామకృష్ణలు మాజీ జడ్పీటీసీ బత్తిన వెంకటరాముడు, టీడీపీ నేత చనుగొండ్ల వెంకొబరావు, వలసల రామకృష్ణ ఆధ్వర్యంలో సుజాతమ్మ సమక్షంలో టీడీపీ లో చేరారు. మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ మల్లేశ్వరయ్య, జయరాముడు, వెంకట రమణయ్య, ఆంజనయ్య, గోవిందు, రంగ నాయకులు, పెద్ద పక్కీరప్ప, శీను, రంగన్న, డీలర్ పెద్దన్న, నారాయణ స్వామి, గిడ్డారెడ్డి, నక్కల వాగుపల్లి నాయకులు పరమేశప్ప, వలి బాషా, మహేంద్ర, బాల కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర – నంద్యాల : గత 15 ఏళ్లుగా చుట్టూ ఉన్న ప్రజలకు ఏదో చేయాలన్న లక్ష్యంతో ఉన్నత భవిష్యత్తును వదులుకొని ప్రజాక్షేత్రంలోనే ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నానని కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపిస్తే నిజమైన అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె, పెద్ద ఆసుపత్రి, సలింనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, పట్టణ కార్యదర్శి ప్రసాద్ తదితరులు లక్ష్మీ నరసింహ వెంట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, నంద్యాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా గోకుల్ కృష్ణారెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. బీజేపీ, టీడీపీ జనసేన కూటమిలను, వైసీపీలను ఓడించి, మతసామరస్యాన్ని కాపాడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కారక్రమంలో పీసీసీ కార్యదర్శి చింతల మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

పచ్చ కుట్రలను భగ్నం చేద్దాం : శిల్పా రవి రెడ్డి

విశాలాంధ్ర – నంద్యాల : కూటమి నాయకుల పచ్చ కుట్రలను ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు భగ్నం చేయాలని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో చేసిన మంచి పనులను, రానున్న రోజుల్లో నంద్యాల నియోజకవర్గానికి చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి నాయకులు వైసీపీపై చేస్తున్న పచ్చ కుట్రలను ఈనెల 13వ తేది ప్రజలు భగ్నం చేయాలని కోరారు. మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలను కొనగించేందుకు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, ఆశోక్ రెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటరామిరెడ్డి, దినేష్ రెడ్డి, మాధవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమీర్ ఖాసిం, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

పోలింగ్‌కు 48 గంటల ముందు నుండే డ్రై డే

విశాలాంధ్ర – నంద్యాల : పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈ నెల 11వ తేదీ నుండి 13 వ తేదీ పోలింగ్ సమయం ముగిసే వరకు మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లతో సహా అన్ని దుకాణాలు మూసివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు ఎక్సైజ్, సెబ్, పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి డ్రై డే అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడు తూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో 48 గంటల ముందు నుండి మద్యం, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై పూర్తి నిషేధం అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ మద్యం తరలించే సమస్యాత్మక రూట్ల వివరాలను సంబంధిత అధికారులకు ఇవ్వాలని అడిషనల్ ఎస్పీ రమణ కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. రానున్న మూడు రోజులు అత్యంత కీలకమని నగదు, మద్యం, వస్తువుల పంపిణీలపై దృష్టి సారించి నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలన్నారు.

Format C-1

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Dara Shekhar** D/No.1-140, Allur Village, Uyyalawada Mandal, Nandyala District, Andhra Pradesh-518134.

Name of Political Party: **Jaibhim Rao Bharat Party**
(Independent Candidates should write "Independent "here)

Name of Election: **General Elections to Assembly 2024**

Name of Constituency: **Allagadda Assembly Constituency**

I Dara Shekhar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. NO.	Name of Court	Case No & dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Junior Civil Judge Court Koilakunta.	C.C.150/2023, 23/02/2023.	pending	Sec 324, 506 IPC, Voluntarily causing hurt by dangerous weapons.

(B) Details about cases of convention for criminal offences

Sl. NO.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punished imposed	Maximum Punishment Imposed
1.	NIL	NIL	NIL

Sd/- Dara Sekhar
Contesting Jaibhim Rao Bharat Party
134 Allagadda Assembly Constituency

మరోసారి వైసీపీని ఆదరించండి

విశాలాంధ్ర– కొలిమిగుండ్ల : ప్రజా సంక్షేమ అభివృద్ధికి పాటుపడిన వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెట్నికోట,కొలిమిగుండ్ల, ఎర్రగుడి గ్రామాలలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో జెడ్పి ఉన్నత పాఠశాల నుండి ఆర్టిసి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన సభలో మాట్లాడుతూఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేసిందన్నారుటిడిపి వారు చెప్పే మాయమాటలు కలబొల్లి మాటలు నమ్మొద్దు అని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి దివించాలని ఆయన కోరారు ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. సభలో మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: Brijendra Reddy Gangula
S/o Prabhakar Reddy Gangula
His postal address H. No.7-4-62/1, Balaji Nagar, Allagaddu Town and Mandal, Nandyal District, Andhra Pradesh, Pin Code-518543.

Name of political party:
YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
(Independent candidates should write "Independent" here)

Name of Election A.P. Assembly Elections -2024

"Name of Constituency: **134-Allagadda Assembly Constituency.**

I,. Brijendra Reddy Gangula. (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminalantecedents:

(A) Pending criminal cases

SI. NO.	Name of court	Case NO. And date	Status of Case (e)	Section (s) of Acts concerned and brief description offences (s) of
1	JFCM Court Allagadda	FIR No 75/2019 of Allagadda Rural PS	FIR No 76/2019 of Allagadda Rural PS	FIR No 79/2019 of Allagadda Rural PS
2	JFCM Court Allagadda PRC of Special Mobile Court Kurnool	FIR No 75/2019 of Allagadda Rural PS, JFCM Court Allagadda PRC 4/2014 on the file of Special Mobile Court Kurnool.	Crime NO 76/2019 JFCM Court Allagadda	Crime No 79/2019 of Judicial First class magistrate court, Allagadda
3	JFCM Court Allagadda	Sec 147,148, 84,326, 332, 353, 307,188 R/w 149 IPC	Sec 147, 148, 323, 307 R/w 149 IPC	Sec 147, 148, 323, 307 R/w 149 IPC
	Not applicable	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable	Not applicable

(B) Details about cases of conviction for criminal offences

SI. NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable

Brijendra Reddy Gangula
Contesting Candidate YSRCP
134-Allagadda Assembly Constituency

Format C-2

Declaration about criminal antecedents of candidates set up by the party

(Asper the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest

Name of Political Party:
YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
* Name of Election: A.P. Assembly Election-2024

Name of State/UT: **Andhra Pradesh**

Sl. No.	Name of Constituency	Name of candidate	(A) Pending Criminal Cases		(B) Details about cases of conviction for criminal offences		
1	ALLAGADDA	BRIJENDRA REDDY GANGULA	3	NA	Not appli cable	Not appli cable	Not appli cable
	Not appli cable	Not appli cable	Not appli cable				
	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable
	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable

Brijendra Reddy Gangula
Contesting Candidate YSRCP
134-Allagadda Assembly Constituency

రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బాబు రావాల్సిందే

విశాలాంధ్ర –బనగానపల్లె : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బాబు రావాలని బీసీ క్షీరా రెడ్డి తెలిపారు. టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి మద్దతుగా బత్తులూరుపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు మనోరమ రెడ్డి, బీసీ క్షీరా రెడ్డి, మాధవిలు పాల్గొన్నారు. ముందుగా గ్రామం చెరుకగానే టీడీపీ, జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీపీ మురళీమోహన్ రెడ్డి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజలే గుణపాఠం చెప్తారు : అఖిలప్రియ

విశాలాంధ్ర–రుద్రవరం : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. మండలంలోని పందిర్లపల్లె, అప్పనపల్లె, గోనపల్లె గ్రామాలలో జనసేన నాయకుడు ఇరిగెల రాంపుల్లారెడ్డితో కలిసి ఆమె రోడ్ షో నిర్వహించారు. కూటమి పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేశానని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఎర్రం ప్రతాప్ రెడ్డి, పోలా గురుమూర్తి, రంగ నాయకులు, అల్లడి శేఖర్ జంగా వెంకటేశ్వర రెడ్డి తోపాటు పలువురు టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భాగ్యస్వాములుగా ఉండాలి : సీపీఐ

విశాలాంధ్ర – నందికొట్కూరు : ప్రజాసేవ కార్యక్రమాలో ప్రతి ఒక్కరూ భాగ్యసాములుగా ఉండాలని సీపీఐ నంద్యాల జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి అన్నారు. గురువారం నందికొట్కూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మానవసేవయే మాధవ సేవ అన్నట్లుగా నాదస్వర విద్వాంసుడు, డాక్టరేట్ అవార్డు గ్రహీత, నందికొట్కూరు పట్టణ వాసి దేవనూరు శ్రీనివాసులు బ్రెడ్ ప్యాకెట్లు పంచి తన దాతృత్వాన్ని పంచుకున్నారని రఘురామమూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ తమకు తోచిన విధంగా ప్రజాసేవ కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుండాలన్నారు. డాక్టరేట్ అవార్డు గ్రహీత విద్వాంసుడు శ్రీనివాసులు సేవ దృక్పథంతో బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు దినేష్, వెంకటేష్, ఏపీ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ శ్రీమతి రజితమ్మ, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

ANNEXURE-27

FORMAT C-1

(DECLARATION ABOUT CRIMINAL CASES)

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. VS Union of India & Anr.)

NAME AND ADRESS OF CANDIDATE: MADHU YENNAKANDLA
S/o NAGANNA
D.No. 6-40, ESWAR NAGAR
MAHANANDI,
NANDYAL DISTRICT.

NAME OF THE POLITICAL PARTY: SAMAJWADI PARTY

NAME OF THE ELECTION : GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBL, ANDHRA PRADESH

NAME OF THE COUNSTITUENCY: 135-SRISAILAM ASSEMBLY COUNSITUENCY

I MADHU YENNAKANDLA a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal case

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of cases(s)	Section (s) of Acts concerned and brief description of offences(s)
1	SC, ST, COURT KURNOOL.	47/2023 Mahanadi Police Station Police authorities referred the case as false	Pending at S.C. S.T. Court Kurnool At FIR Stage	Section 323, 506, 384 R/W 34 IPC and 3(1) (r), 3 (1) (s), 3(2) (va) SC, ST POA ACT. Causing hurt.

(A) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
NO	NO	NO	NO

Sd/- MADHU YENNAKANDLA
135-SRISAILAM ASSEMBLY COUNSITUENCY

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, మే 2024

రామచంద్రయ్యను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర – పత్తికొండ: ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్యను గెలిపిం చాలని ఆ పార్టీ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్యలు ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని అటికెల గుండు, దేవనబండ, జూటూర్, అగ్రహారం, మండగిరి, హెూసూర్ గ్రామాలలో ప్రజలను కలుసుకుని విస్తృత ప్రచారం నిర్వహించారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేయాలని బ్యాలెట్ నమూనా కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడ్డ నియోజకవర్గ అభివృద్ధికి గత పాలకులు కృషి చేసింది లేదన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టే రైతు ఉద్యమ నాయకుడు రామచంద్రయ్యను గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.

సమతాఆ ప్రియదర్శిని ప్రచారం : పత్తికొండ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి పి.రామచంద్రయ్య గెలుపు చిన్నహుల్తీ గ్రామంలో తనయ సమతా ప్రియదర్శిని ప్రచారం చేపట్టారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గిడ్డయ్య గౌడ్, జొహరాపురం నరసింహులు, ధనుంజయ, నెట్టేకంటయ్య, మాదన్న, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

నగర రూపురేఖలు మార్చి చూపిస్తా : టీజీ భరత్

విశాలాంధ్ర– కర్నూలు సిటీ : ఎన్నికల్లో తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి చూస్తే కర్నూలు రూపురేఖలను మార్చి చూపిస్తానని కర్నూలు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని హెూటల్ మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన చేనేత కులాల, వస్త్ర, రెడీమేడ్ వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా తన తండ్రి టీజీ వెంకటేష్ ఎంతో అభివృద్ధి చేశారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన కంటే ఎక్కువగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే టెక్స్టైల్ పార్కు ఏర్పాటుకు సంబంధించి అవసరమైన కృషి చేస్తానని వివరించారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరిగే అవకాశం ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తన తండ్రి టీజీ వెంకటేష్ ఎమ్మెల్యేగా కొనసాగి ఉండి ఉంటే కియా పార్కు హైకోర్టు కర్నూల్లో ఎప్పుడో వచ్చేవని ఆయన చెప్పారు. కర్నూల్ లో ఎక్కడ చూసినా తమ మార్క్ అభివృద్ధి కనబడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈనెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలని చెప్పారు. కర్నూలు అభివృద్ధికి సంబంధించి తాను ఆరు గ్యారెంటీలు రూపొందించానని, వాటి అమలు ద్వారా కర్నూలు సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. గత పదేళ్లుగా తాము అధికారంలో లేకున్నా ఏ ఒక్కరోజు కూడా నిరుత్సాహ పడకుండా ప్రజలకు సేవా కార్య క్రమాలు అందిస్తున్నామన్నారు. ప్రజలు ఒక్కరోజు ఓటు వేసి గెలిపిస్తే ఐదు సంవత్సరాల పాటు వారికి సేవలు అందిస్తానని తెలిపారు. కర్నూలు నగరంలో రూ.700 కోట్లలతో అభివృద్ధి చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని, ఆ స్థాయిలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో ప్రజలే ఆలోచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూయజమానుల హక్కులను హరించిలా ఉందన్నారు.

సీపీఎం ప్రచార వాహనంపై...

వైసీపీ అల్లరి మూకల దాడి

విశాలాంధ్ర – కర్నూలు : పాణ్యం నియోజకవర్గం ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి గౌస్ దేశాయ్ ప్రచార వాహనంపై వైసీపీ అల్లరి మూకలు దాడి చేసి మైకులను ధ్వంసం చేశాయి. సీపీఐ(ఎం) ప్రచారంతో బేంబేలు ఎత్తిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు మద్యం సేవించి ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారు. దౌర్జన్యానికి పాల్పడిన అరాచక వ్యక్తులపై తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులను, ఎన్నికల సంఘాన్ని కోరారు. వైసీపీ అరాచకాలకు కాలం చెల్లిందని దౌర్జన్యంతో ఎన్నికల్లో గెలవాలని వైసీపీ చేస్తున్న ప్రయత్నాలకు ఇది ఒక మచ్చుతునక అని ప్రభాకర్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ప్రచార వాహనంపై దాడి చేసిన వైసీపీ అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

మీ ఆడబిడ్డని ఆదరించండి..

విశాలాంధ్ర – ఎమ్మిగ నూరు : బీసీ మహిళ అయిన తనకు అవకాశం వచ్చింది. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, మీరం దరూ ఒకే తాటిపై నిలబడి ఆదరించి ఎమ్మెల్యే గెలిపిం చాలని ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టారేణుక అన్నారు. గురువారం పట్టణంలో శివనగర్ బోర్డు దగ్గర 4,5,6,7 వార్డ్లు, ఎంబి చర్చి దగ్గర 7, 8 వార్డులు, కుర్ని కళ్యాణ మండపం ఎదురుగా,18,19,20,21, వార్డుల లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సభలలో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వీరశైవ లింగయ్య కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు బిఆర్ బస్సు రెడ్డి, మాట్లాడుతూ బీసీ మహిళ అయిన బుట్టా రేణుకను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు లందరూ ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బుట్టా సాహితీ, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర –ఆస్పరి : ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మతతత్వ బిజెపిని ఓడించి దేశ సమగ్రతను కాపాడాలని కోరుతూ గురువారం ఇండియా కూటమి కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఐ, రైతు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియా కూటమి నాయకులు మాట్లాడుతూ ఇండియా కూటమితోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మతతత్వ బిజెపిని దానిని బలపరిచే పార్టీలను ప్రజలు ఓడించాలన్నారు. పతి ఇంటికి వెళ్లి ఇండియా కూటమి ప్రజల కోసం ముద్రించిన సంక్షేమ కార్యక్రమాలతో ఉన్న కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు కృష్ణమూర్తి, రాజశేఖర్, రంగన్న, కృష్ణ, బ్రహ్మయ్య, హనుమంతు, ఉరుకుందప్ప, ఆంజనయ్య, ఏఐవైఎఫ్ నాయకులు లక్ష్మన్న, బడేసాబ్, ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తు

విశాలాంధ్ర – పెద్దకడబూరు : టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఇందుకోసం చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని టీడీపీ నాయకులు నరవ రమాకాంతరెడ్డి, మాజీ ఎంపిపి శశిరేఖ, కోడిగుడ్ల ఏసేపు, మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, అంజిలు పిలుపునిచ్చారు. గురువారం పెద్ద కడబూరు గ్రామంలో మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అధినేత చంద్రబాబు అమలు చేయబోయే ఆరు గ్యారంటీ పథకాలు గురించి వివరిస్తూ టీడీపీకి ఓటు వేయాలని కోరారు. అవ్వాతాతలకు నెలకు రూ. 4వేలు, వికలాంగులకు రూ.6వేలు పింఛన్ అందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, బాలికలు, నిరుద్యోగులకు మేలు జరగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో టీడీపీకి ఓటు రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. వాల్మీకి ముద్దబిడ్డ రాఘవేంద్రరెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని, మీ కుటుంబంలో ఒకరిగా మీకు సేవ చేస్తారని హితవు పలికారు. మంత్రాలయం నియోజకవర్గానికి 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న బాలనాగిరెడ్డి కనీసంగ్రామాల్లో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదని, అలాంటి బాలనాగిరెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు నాగరాజు, హనుమంతు, జైపాల్, క్రాంతికుమార్, స్వామిదాస్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరుస్తున్న పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామ చంద్రయ్యను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు, ఎంపీటీసీ పెద్ద ఈరన్న ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్కు వలస వెళ్లిన పత్తికొండ మండలం దూదేకొండ, పులికొండ గ్రామాలకు చెందిన వారిని సీపీఐ నాయకులు హైదరాబాద్లోని ఉప్పల్ గూడలో కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించినట్లయితే వలసల నివారణకు ప్రత్యేక చట్టం తీసుకు రావడం జరుగుతుందని, ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఇస్తామన్నారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు లింగనేని దొడ్డి నరసింహులు, భగవాన్, వెంకటేష్ ఉన్నారు.

వెల్దుర్తిలో.. ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్లను గెలిపించా లంటూ ప్రచారం చేపట్టారు. గురువారం మండల పరిధిలోని అల్లుగుండు, మల్లెపల్లె, బొమ్మిరెడ్డిపల్లె, నార్లపురం తదితర గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, వచ్చే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ బాష, శేషు, మండల నాయకులు కుమార్, ఏసు, దిశాంతు తదితరులు పాల్గొన్నారు.

విభజించి పాలించే బీజేపీని ఓడించేందుకు ప్రజలు సిద్దమయ్యారు : రమేష్‌యాదవ్

విశాలాంధ్ర– ఆదోని : దేశంలో ప్రజలను విభజించి పాలిస్తున్న బీజేపీ నుండి ఆదోనిలో పోటీ చేస్తున్న పార్థసారథిని ఓడించేందుకు ప్రజలు సిద్దమయ్యారని, ఆదోనిలో వైసీపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్య ఎన్నికలు జరగనున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి రమేష్‌యాదవ్ అన్నారు. గురువారం సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని ఇందిరానగర్, మహాలక్ష్మీనగర్, డీఎస్పీ బంగ్లా రోడ్, మండల పరిధిలోని బసాపురం, జీ.హెూసల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరిగి మహిళలను, రైతులను, ప్రజలను కలిసి కాంగ్రెస్‌కి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.రోజు రోజుకు కేంద్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని, బీజేపీ పాలనతో దేశం భ్రష్టుపట్టిందని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతీ, యువకులు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీలు కాంగ్రెస్ హస్తం గుర్తుకి ఓటు వేయి గెలిపించేందుకు సిద్ధంగా వున్నారని అన్నారు. రైతులు, పేదింటి మహిళలు బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. ఆదోని నియోజకవర్గంలో టీడీపీ, జనసేన ప్యాకేజీ నాయకులుగా మిగిలిపోతారని, బీజేపీ అభ్యర్థి మే 14న తట్టబుట్టా సర్దుకొని పారిపోతాడని విమర్శించారు. ప్రచారానికి వెళ్లినప్పుడు ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన వస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదోనిలో మూతపడిన పరిశ్రమలు ప్రారంభించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, నీటి సమస్యకై శాశ్వత పరిష్కారం చూపి, రోడ్డు వెడెల్పు చెపడుతామని రమేష్‌యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అజయ్‌బాబు, లక్ష్మీరెడ్డి, సుదర్శన్, శేక్షావలి, కల్లుబావి రాజు, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టిప్రకాష్, దిలీప్‌దోకా, వీరేష్, మారుతిరావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వైసీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర – సి.బెళగల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని బూరాందొడ్డి గ్రామంలో ఆ గ్రామ వైసీపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కోడుమూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, కర్నూలు పార్లమెంటు వైసీపీ అభ్యర్థి బీవై రామయ్యను ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డినే సీఎం చేసుకోవాలని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి వస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరు పేద ప్రజలకు అందుతాయని వారు ప్రజలకు వివరిస్తూ ప్రజలంతా వైసీపీకి ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను ఆదరించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కమ్మరి ఆచారి, ఈశ్వరయ్య, వెంకట్ రెడ్డి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలన్నింటిలో మౌళిక వసతులు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : పోలింగ్ కేంద్రాలన్నింటిలో మౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బందికి ఎటువంటి లోటులేకుండా ఈనెల 12న ఈవీఎంలు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి సృజన, ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 7నియోజకవర్గాలతోపాటు పాణ్యం నియోజకవర్గంతో కలిపి 2204 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరుతోపాటు ఓటర్లకు టెంటు, వీల్‌చైర్, 100 కుర్చీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్‌ల వద్ద 100శాతం సీసీ వెబ్‌కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 12వ తేది సిబ్బందికి ఈవీఎంలు పంపిణీ చేసే సమయంలో కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 11వ తేది సాయంత్రం 6గంటలకు ప్రచారం నిలిపి వేయాలని, ఎవరూ లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదన్నారు. మద్యం దుఖానాలు మూసివేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 338 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను గుర్తించడం జరిగిందన్నారు. 13న పోలింగ్ రోజులు ఎ టువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

ప్రజాప్రతినిధులు ఎన్నికలకు సహకారించాలి

విశాలాంధ్ర –గోనెగండ్ల: మండల కేంద్రంలోని బాషా ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ఆయా పార్టీల నాయకులతో సీఐ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మిగనూరు డిఎస్పి సీతారామయ్య మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గోనెగండ్ల మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల యందు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత రోజు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎలా నడుచుకోవాలి అనే విషయాలపై వివరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అందు వలన గుంపులు గుంపులుగా నిలబడి మాట్లాడడం, తిరగడం చేయకూడదని, నిబంధనలు ఉల్లంఘించరాదని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలను ఉలంగించినా, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా, ఓటర్లను ప్రలోభపెట్టినా, ఓటర్లను ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా మద్యం, డబ్బు ఎరగా వేసినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ తిమ్మారెడ్డి, పోలీసు సిబ్బంది,ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో కురిసిన వర్షం

విశాలాంధ్ర– కల్లూరు: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం వర్షం కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.చిన్నటేకూరు, బస్తిపాడు, లక్ష్మీపురం, కల్లూరు, సల్కాపురం, పర్ల,గోకులపాడు, నెంవాడ పెద్దపాడు తడకనపల్లి తదితర గ్రామాల్లో సాయంత్రం వర్షం కురిసింది. గత నెల రోజులుగా ఎండల తీవ్రత రెట్టింపుపై తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో వర్షం కురవడంతో ఒకసారిగా ఎండల తీవ్రత తగ్గిపోయి ప్రజలకు ఉపశమనం కలిగింది. మరొక వ్యవసాయ దిక్కులు దున్నుకునేందుకు సిద్ధం అవుతుంది. ఏది ఏమైనా వర్షం కురవడంతో ప్రజలు ఎండ బారి నుండి ఉపశమనం కలిగిందని చర్చించుకోవడం శోచనియం.

ఎన్డీఏ కూటమిని ఓడించండి..

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని ఓడించాలని పీవీ రావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని వైసీపీ ఎన్నికల కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని అంటున్నారని, ఆ హక్కు వారికి లేదని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసినప్పుడు ఎస్సీ వర్గీకరణ ఎలా చేపడతారని ప్రశ్నించారు. దేశంలో ఐక్య రిజర్వేషన్ కావాలని వర్గీకరణ చేయకూడదని అన్నారు. మంద కృష్ణ మాటలు విని వర్గీ కరణ చేపడతామని అంటున్నారని అన్నారు. ప్రభుత్వం, దేశంలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వక కార్పొరే టర్లకు మద్దతు ఇస్తూ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ దోచి పెడుతున్నారని విమర్శించారు. దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాం గాన్ని నిజంగానే మార్చాలని చూస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గుమ్మపు సూర్యవరప్రసాద్, జిల్లా అధ్య క్షులు, మాధవరావు కోనసీమ జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాయిదా పడ్డ జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం

విశాలాంధ్ర – జిల్లా పరిషత్ : జిల్లా పరిషత్ మినీ ఫంక్షన్ హాల్లో 9వ తేదీ గురువారం జరగ వలసిన జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశములను జిల్లా పరిషత్ ముఖ్యకార నిర్వహణ అధికారి సీఈవో జి.నాసర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించిన జిల్లా అధికారులు హాజరయినారు కానీ, సమావేశాలు నిర్వహించుటకు కావలసిన కోరం లేనందున సమావేశాలను నిదావాదికంగా వాయిదా వేయడమైనదని సీఈవో జి నాసా రెడ్డి తెలిపారు. తిరిగి జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జెడ్పిటిసి సభ్యులు వీరి అనుమతితో నిర్వహించెదమని సీఈవో జి.నాసారెడ్డి అన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమతిలేని కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర –క్రిష్ణగిరి: మండల పరిధిలోని సంగాల గ్రామ సమీపంలో అనుమతి లేని కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రెండు మోటార్ సైకిల్‌ను సీజ్ చేసినట్లు కోడుమూరు సెబ్ సీఐ రామాంజనేయులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సంగాల గ్రామ సమీపంలో అనుమతిలేని కర్ణాటక మద్యం తీసుకెళ్లి విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల దృశ్య ఎస్పీ కృష్ణ కాంత్, ఎస్ఇబి అడిషనల్ ఎస్పీ నాగరాజ్, ఎన్ఫోర్స్మెంట్ సూపరిండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగా సంగాల పొలిమేరలో అక్రమ మద్యంపై దాడులు నిర్వహించగా ఈ దాడుల్లో చిట్యాల గ్రామానికి చెందిన మాధవ కృష్ణ, రేగులపాడు గ్రామానికి చెందిన కత్తి రామకృష్ణ, దేవనకొండ మండలం చెల్లెలచెలిమ గ్రామానికి చెందిన బోయ శేఖర్, కురువ రామాంజనేయులను అరెస్ట్ చేసి 15 కార్టూన్ బాక్స్‌లను(1056) టెట్రా ప్యాకెట్లను రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి డోన్ కోర్టులో హాజరుగా వారిని రిమాండ్ ఆదేశించినట్లు తెలిపారు. అనుమతి లేని కర్ణాటక మద్యం విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ హనుమంతు, పోలీస్ సిబ్బంది శంకర్ నాయక్, అన్సర్ బాష, విరుపాక్షి రెడ్డి, వెంకటేష్ నాయక్, అఫ్రోస్ బాష తదితరులు పాల్గొన్నారు.

1698 మంది ఓటు హక్కు వినియోగం

విశాలాంధ్ర – ఆదోని : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేటితో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగిసిందని ఆదోని ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మలో పేర్కొన్నారు. గురువారం నెహ్రూ మెమోరియల్ స్కూల్ నందు చివరి రోజు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ద్వారా ఆదోని నియోజకవర్గం లో 28 ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరియు ఇతర జిల్లాల పోస్టల్ బ్యాలెట్ ద్వారా ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదోని నియోజకవర్గం లో నాలుగు రోజులు కలిపి మొత్తం 1698 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కున్నారు. ఇతర జిల్లాల సంబంధించి నాలుగు రోజులు కలిపి 152 మంది తమ ఓటు హక్కును వినియోగించారన్నారు. ఆదోని నియో జకవర్గంలో హెూమ్ ఓటింగ్ సంబంధించి 66 మంది దరఖాస్తు చేసుకోగా, ఐదుగురు మరణించగా, ఇద్దరు పెండింగ్, 59 మంది హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారన్నానీ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింటా సౌభాగ్యం

విశాలాంధ్ర -రుద్రవరం: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని దీంతో ఇంటింటా సౌభాగ్యం వెదజల్లుతోందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హుస్సేన్ భాష అన్నారు. గురువారం మండల పరిధిలోని నరసాపురం తిప్పారెడ్డిపల్లి నాగులవరం రుద్రవరం గ్రామాలలో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతును ఆదుకునే విధంగా రుణమాఫీ చేసి రైతులు రాజులు చేసే బాధ్యతగా పార్టీ అధిష్టానం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయపు పాలనకు చరమగీతం పాడి అధోగతి పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటేఈరోజు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పకుండా గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన తనకు ఒక ఓటు ఎంపీ అభ్యర్థిగా నిలబడిన లక్ష్మీ నరసింహ యాదవ్ కు ఒక ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడంతో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ , కేజీ టు పిజి విద్య, ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలు రోజువారి కూలి,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే నల్ల, చట్టాలను రద్దు చేస్తాంపాత పెంక్షన్ విధానాన్ని అమలు చేస్తాం.అనేక సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెస్లీ, సిరివెళ్ల మండలం అధ్యక్షులు పసుపులేటి లక్ష్మినరసింహుడు, రుద్రవరం మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, డీసీసీ కార్య దర్శులు మహబూబ్ బాష, నజీర్ బాష, సిరివెళ్ల మండలం కన్వీనర్ సలీం,వీరేష్ యాదవ్, ఆసిఫ్,అన్సార్, బాష,నవాజ్ పాల్గొన్నారు.

నంద్యాలలో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో నిర్వహించిన ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనంలో భారీగా మైనార్టీ సోదరులు తరలివచ్చి నంద్యాల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ఫరూక్ కు మద్దతు తెలిపారు. నంద్యాల టౌన్ స్థానిక ఫరూక్ నగర్ నందు అబ్దుల్ సుభాన్, అబ్దుల్ గఫార్, మౌలానా ఫిదా హుస్సేన్, 7 వార్డు ఇంచార్జ్ సైలాబ్, ఉస్మాన్, సద్దాంలు ఏర్పాటుచేసిన ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం నందు ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ మంత్రి ఏరాస్ ప్రతాపరెడ్డి, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, వహీద్ హుస్సేన్, నూర్ బాష దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్, టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీలకు సుమిచిత స్థానం కల్పించింది ఒక తెలుగుదేశం పార్టీయే అని, గతంలో మైనార్టీల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, దులహన్ పథకం కింద 50 వేల రూపాయలు గతంలో కేటాయిం చడం జరిగిందని అదేవిధంగా మసీదులకు, ఈద్గాల అభివృద్ధికి ఎంతో డబ్బుల కేటాయించడం జరిగింద న్నారు. చంద్రబాబు గెలిస్తే ఇంకా మైనార్టీలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తామన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వైసీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: రాష్ట్రంలో వైసిపి తోనే అభివృద్ధి సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, ఎంపీ సోదరుడు పోచా రాధాకృష్ణారెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మండలంలోని హరివరం గ్రామంలో మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతిలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లాలమ్మగారి హుసేని, పల్లె సుబ్బారెడ్డి, ముసాని శివశంకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పల్లె మహేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ ఎర్రి శ్రీనివాస్ రెడ్డి, పోచ రాధమ్మ, దుత్తల మీనాక్షి, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ బ్రహ్మరథం పట్టిన దామగట్ల ప్రజలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామం టిడిపి నాయకులు తిప్పారెడ్డి, మాలిక్ బాష, రంగస్వామి, జగన్మోహన్ రెడ్డి, వేల్పుల జయచంద్ర, సర్పంచ్ సుశీలమ్మ వేల్పుల ఆనందరావు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల శంఖారావం సంబంధించి టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, గిత్త జై సూర్య చేపట్టిన రోడ్ షోకు దామగట్ల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని అన్ని వీధులలో తిరుగుతూ మే 13 నా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును బ్యాలెట్ నెంబర్ 2 సైకిల్ గుర్తు మీద వేసి భారీ మెజార్టీతో గెలిపించాలనీ కోరారు. అనంతరం టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య సమక్షంలో గ్రామ టిడిపి నాయకులు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి సర్పంచ్ సుశీలమ్మ తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

మాయ మాటలు ఎవ్వరూ నమ్మకండి..

విశాలాంధ్ర -కృష్ణగిరి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో టిడిపి మాయమాటలు ఎవరు నమ్మొద్దని మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చుంచుఎర్రగుడి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవికి మరియు కర్నూలు ఎంపీ అభ్యర్థి బి వై రామయ్యకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కుల మత భేదం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి దేనని ఆయన కొనియాడారు. టిడిపి మాయమాటలతో చంద్రబాబు అధికారంలోకి రావాలని అబద్ధాలు చెబుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని అందుకు మనందరం ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవమ్మా, ఎంపిటిసి బోయే సుశీల, యూత్ అధ్యక్షులు లక్ష్మీ కాంత్ రెడ్డి వైసిపి నాయకులు భీమిరెడ్డి, బాలవెంకటరాముడు, రమేష్, జనార్ధన్, మద్దయ్య, దస్తగిరి, రామచంద్రుడు, పోచన్న, రామకృష్ణ వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి అసెంబ్లీకి పంపండి..

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆళ్లగడ్డ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గంగుల బీజేంద్ర రెడ్డిని మరోసారి ఘనవిజయం అందించి అసెంబ్లీకి పంపాలని నియోజకవర్గ వైసిపి నాయకులు సిద్ధార్థరెడ్డి,ప్రణీత్‌రెడ్డిలు కోరారు.గురువారం చాగలమర్రి పట్టణంలోని న్యూబిల్డింగ్స్,కూలూరు రస్తా,భవానీ నగర్ తదితర కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధిపై అవగాహన కలిగినటువంటి గంగుల నాని గారిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి మంచి మెజారిటీ అందించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసిపి నియోజక వర్గ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ని,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమం లో ఎంపిపి వీరభద్రుడు,జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,ఉపసర్పంచు సోహెల్, వైస్ ఎంపిపి రఫి,కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, చక్రం బీడి షబ్బీర్,ఖాదర్‌బాష,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, వార్డు సభ్యులు బ్రాందీన్,పెయింటర్ షరీఫ్, షబ్బీర్, ఆర్ఎస్ రమణ, నాగేంద్ర, ఐడియా బాబు,సుబ్రమాణ్యం,నారా ఓబులేసు, మనోహర్ రెడ్డి, షేక్షావలి, జల్సాగౌస్, బబ్లూ, మాబుసున్న, ఇబ్రహీం పప్పి, రమణయ్య, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి సాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర -రుద్రవరం: జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ రైతు సంఘం నాయకుడు బాల నరసింహులు అన్నారు. గురువారం ఎంపీడీవో రామచంద్రకు ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న తరుణంలో పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు కనీస అవసరాలైన చల్లని త్రాగునీటితోపాటు మజ్జిగను ఏర్పాటు చేయాలని, గుడారాలను, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ సెక్రటరీ మధు, జాయింట్ సెక్రెటరీ పాములేటి, సీపీఐ నాయకులు రవి పాల్గొన్నారు.

చరక కాలనీలో జోరుగా ప్రచారం

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలంలోని చరక కాలనీలో జోరుగా ప్రచార కార్యక్రమంలో నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప చక్రపాణిరెడ్డి ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలు కావాలంటే మనకి జగన్ అన్న ప్రభుత్వం రావాలి అన్ని వర్గాలకు ప్రజలకు సమన్యాయం చేయాలి అన్న అది జగనన్నతోనే సాధ్యమన్నారు అలానే ఆత్మకూరు అభివృద్ధి బాటలో ముందుకు నడవాలన్నా ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన అందుబాటులో ఉండాలి అన్నా అది శిల్పతోనే సాధ్యమవుతుంది అన్నారు ఇంటింటి ప్రచారంలో గాను యువకులతో సరదాగా మాట్లాడు ఈసారి మీ రెండు ఓటులను ఒకటి ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డికి రెండోది ఎంపీ ఓటు పోచ బ్రహ్మానంద రెడ్డికి వేసి వేయించి గెలిపించాలని కోరారు.

బీసీజేఆర్‌కు మద్దతుగా సైకిలెక్కిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - బనగానపల్లె : అవుకు పట్టణంలోని కోట ఏరియాకు చెందిన వెంకటేశ్వర్లు, శివ, అసదుల్లా, బషీర్, ఇమామ్, హుస్సేన్, మహమ్మద్ హుస్సేన్ ,అల్లం బాలాంజనేయులు, రామకృష్ణ తదితరులు స్థానిక టిడిపి కార్యాలయంలో బిసి ఇందిర రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కనిపిస్తామని హామీ ఇచ్చారు. బీసీ జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా కేంద్రం, అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లలో మొత్తం 16,808 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించు కున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజుల పాటు జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సర్పంచ్ వెంకటరమణ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : పంటలకు సాగునీరు ఇవ్వలేని అసమర్థ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నల్లకాలువ, కొత్త రామాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం బుడ్డా రాజశేఖర రెడ్డి నిర్వహించడం జరిగింది. అనంతరం నల్ల కాలువ వైసీపీ సర్పంచ్ పుస్తల వెంకటరమణ వైసీపీ నాయకులు దోనా రెడ్డి కరిపిరెడ్డి కరేపాకుల ఈశ్వరయ్య తదితరులు వైసీపీని వీడి టిడిపి అభ్యర్థి బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటలకు సాగునీరు ఇవ్వలేని అసమర్థ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలి అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే సిద్దాపురం ఎత్తిపోతల పథకం పంట కాలువలు పూర్తి చేస్తాం అని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీరు, అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల స్థలం ఇస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన, తెలుగుదేశం, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఎన్ఎండీ ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపిల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ పోటీ చేస్తున్నారని,వారి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని స్థానిక నంద్యాల టిడిపి కార్యాలయం నందు నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జనసేన నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవికుమార్, గిరిబాబులు విలేఖరి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో స్వతంత్ర అభ్యర్థి అయిన రామాయణం హయాగ్రీవాచారి అనే వ్యక్తికి ఎలక్షన్ కమిషన్ గాజు గ్లాస్ గుర్తు కేటాయించడం జరిగిందని, కానీ వారు ఎన్నికలకు విరుద్ధంగా గాజు గ్లాసు గుర్తుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోతో ప్రచారం చేసుకోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన, టిడిపి నాయకులు ఎలక్షన్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఒకటి గమనించాలని, జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాత్రమే అని వారి గుర్తు సైకిల్ గుర్తు అని గుర్తించి ప్రజలు అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని తెలపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు సందీప్, నాగేష్ పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో ఉప్పెనల ఉప్పొంగిన జనసంద్రం..

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోయిలకుంట్లలో గురువారం ఎన్నికల ప్రచారం లో కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. భాగంగా పాండు రంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో భారీ ర్యాలీ నిర్వహించిన బనగానపల్లె వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి కాటసాని రామి రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే నాయ కుడు కావాలా ఎన్నికల సమయంలో వాడుకుని ఎన్నికల అనంతరం ప్రజలను నాయ కులను కార్యకర్తలను పట్టించుకోకుండా ఉండే నాయకుడు కావాలా మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల రణరంగంలో వైయస్సార్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కాటసాని రామిరెడ్డి అన్నారు. పేదలకు పెత్తందారుల మధ్య జరుగుతున్న యుద్ధంలో పేదల పక్షాన నిలబడ్డ వైఎస్ఆర్ పార్టీని గెలిపించండి. ఇంటి వద్దకే పింఛను రావాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావాలి, కోయిలకుంట్ల లమరింత అభివృద్ధి చెందాలంటే కాటసాని రామిరెడ్డి మళ్ళీ ఎమ్మెల్యే కావాలి పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల పోలింగ్ రోజున బనగానపల్లె వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి నంద్యాల పార్లమెంటు అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నాగార్జున రెడ్డి, లాయర్ బాబు, కర్ర గిరిజ, సూర్యనారాయణ రెడ్డి, కానాల రవీంద్రనాథ్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పుల మంత్రి బుగ్గనను ఇంటికి పంపుదాం

విశాలాంధ్ర - ప్యాపిలి : అప్పుల మంత్రి బుగ్గనను రాబోవు ఎలక్షన్లలో ప్రజలు చిత్తుగా ఓడించి త్వరలోనే ఇంటికి పంపుతారని టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద పూజార్ల, మెట్టుపల్లె, ఎనుగుమర్రి, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారం లోకి వచ్చినప్పటి నుండి టిడిపి నాయకుల పై కేసులు పెట్టడమే వారి లక్ష్యమని అంతే కాకుండా నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన విమర్శించారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన దుర్మార్గపు పాలన చేస్తున్నారని, అప్పుల మంత్రి అభివృద్ధి చేశారని గొప్పలు చెప్పుకోవడమే తప్ప గ్రామాలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదని, అభివృద్ధి ఏమి చేశారని ఆయన ఎద్దేవా చేశారు. తాను నాలుగు సార్లు ఎంపీగా ఉన్నానని నిన్న మొన్న వచ్చిన మంత్రి అభివృద్ధి చేసానని చెప్పుకుంటున్నారని ఆయన విమర్శించారు. డోన్ నియోజకవర్గం ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న బుగ్గన నియోజక వర్గంలో కరువు మండలంగా బేతంచర్ల మాత్రమే కరువు మండలం గా ప్రకటించి డోన్, ప్యాపిలి మండలంలను కరువు మండలంగా ప్రకటించక పోవడం సిగ్గుచేటని అంతేకాకుండా వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల బాధలు తెలియవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏనుగు మరి రామకృష్ణ, రాము, తూర్పులింగారెడ్డి, ప్రసాదరెడ్డి, తలారి శ్రీరాములు మెట్టుపల్లె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమం కోసం సహకరిస్తాం: ఎన్ఎండీ ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : దివ్యాంగుల సంక్షేమం కోసం సహకరిస్తామని టిడిపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జయంత వెజ్ వరల్డ్ ప్రాంగణంలో నంద్యాల ప్రాంత దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. డాక్టర్ గుర్రాల రవికృష్ణ అధ్యక్షతన దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి సమన్వయకర్త ఎంపీవీ రమణయ్య నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఆర్ఐసీ చైర్మన్ ఎ.వి. సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏవీఆర్ ప్రసాద్, తాతిరెడ్డి తులసిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధంశెట్టి రాజారామ్, టిడిపి నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు గౌరీదేవి అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన సంయుక్త జన గళం మేనిఫెస్టోలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ దివ్యాంగులకు 3000 నుండి 6000 కు పెన్షన్ పెంచడానికి హామీ ఇచ్చారని, దివ్యాంగుల వివాహాలకు ఇచ్చే నగదు ప్రోత్సాహకాలు షరతులు లేకుండా అందజేస్తామని, దివ్యాంగుల స్వయం ఉపాధి పథకాలు అమలు చేసి వారు ఎవరి మీద ఆధారపడకుండా తమ స్వశక్తిపై నిలబడేలా చేస్తామన్నారు. దివ్యాంగులకు ఇంటి స్థలాలు, ఇండ్లు వంటి సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. డాక్టర్ గుర్రాల రవికృష్ణ, ఎంపీవి రమణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చట్టరీత్యా విధిగా ఐదు శాతం నిధులు దివ్యాంగుల సంక్షేమానికి వినియోగిం చాల్సి ఉందని అన్నారు.అదేవిధంగా దివ్యాంగుల చట్టాన్ని బలోపేతం చేస్తామని, పెన్షన్ 6 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. మే 13 జరిగే ఎన్నికలలో దివ్యాంగుల సంక్షేమం కోసం నిలబడిన తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని దివ్యాంగులకు, దివ్యాంగుల కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదేళ్లకాలంలో మోడి చేసింది శూన్యం : సీపీఐ(ఎం) రాష్ట్ర మాజీ కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : 2014నుండి ఇప్పటివరకు దేశాన్ని పాలించి నటువంటి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పదేళ్లకాలంలో చేసింది శూన్యమేనని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి పి మధు పేర్కొన్నారు. గురువారం ఆయన కల్లూరు మండలం పెద్దపాడులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదేళ్లకాలంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతోపాటు నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందన్నారు. బిజెపి చేసింది ఏమిలేకపోవడంతో ఇప్పుడు మతోన్మాద విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. రాష్ట్రంలో తెలుగు దేశం, జనసేన, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీలకు ఓటువేస్తే బిజెపి కు ఓటువేసినట్లేనని పేర్కొన్నారు. అందుకే ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు అయన విజ్ఞప్తి చేశారు. పాణ్యం నియోజికవర్గ సిపిఎం అభ్యర్థి డి గౌస్‌దేశాయి కు మద్దతుగా సిపిఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీశ్రేణులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో పి మధు తోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కర్నూలు న్యూసిటి కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్న పి.మధు మాట్లాడారు. ఇటీవల జరిగిన మూడు విడతల ఎన్నికలల్లో దేశవ్యాప్తంగా బిజెపికి అనుకూలంగా పోలింగ్ జరగలేద న్నారు. అందుకే ఇటీవల కాలంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ హెూంమంత్రి అమిత్‌షాలు ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేస్తామని రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలను కట్టడిచేసేందుకుగాను ఇడి, అదాయపు పన్ను శాఖ లాంటివి ప్రయోగిస్తున్నారన్నారు. డిల్లి, ఝార్కండ్ ముఖ్యమంత్రులు అరవింద్‌కే జ్రీవాల్, సొరెన్‌లపై అక్రమ కేసులను బనాయించి అరెస్టుచేశారన్నారు. ఇండియా బ్లాక్ కూటమిని విచిన్నంచేసేందుకుగాను బిజెపి కుట్రలకు దిగిందన్నారు. జగన్మోన్‌రెడ్డి కూడా ఐదేళ్లకాలంలో ఇసుక, మద్యం దోపిడి పేరుతో పెద్ద ఎత్తున అక్రమార్జన చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కూడా గత ఐదేళ్లపాలనలో అంతా దోపిడి చేశారన్నారు. అందుకే ఇలాంటి పార్టీలను ఓడించి ఇండియా బ్లాక్ అభ్యర్థును గెలిపించాలని కోరారు. పెద్దపాడులోని దామో దరం సంజీవయ్య స్మారక కేంద్రం అభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడుతామని ఆయన పేర్కొన్నారు. తమ అభ్యర్థి డి గౌస్ దేశాయి తోపాటు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మినర్సింహ యాదవ్ లను గెలిపించాలని ఆయన కోరారు.

భూబకాసురుడు నుండికాపాడుతాం: ఈ సందర్భంగా కె ప్రభాకరర్‌రెడ్డి మాట్లాడుతు పాణ్యం నియోజికవర్గంలో భూబకాసురుడు నుండి ప్రజలను కాపాడే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. కల్లూరు అర్బన్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్య పరిస్కారానికి సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ఈ నియోజికవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉన్నామని తెలియజేరారు. ఎస్సీ కాలనీ కూడలిలో గోపి అధ్యక్షతన జరిగిన సభలో కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సి గోవిందు, ఎండి అంజిబాబు, ఎన్ అలివేలమ్మ, సి గురుశేఖర్, లక్ష్మన్న, నగర నాయకులు రాజశేఖర్, అబ్దుల్‌దేశాయి, నయీమ్, గోపాల్, సత్యం, జమ్మన్న, రఫీక్, స్థానిక నాయకులు బట్టిమద్దిలేటి, మేస్త్రీ నాగరాజు, వేర్‌హౌస్ మద్దిలేటి, ఎర్రనాగరాజు, మౌలాలి, గోవిందు చక్రపాణి, శేఖర్, పరుశురాం, మహేశ్ ఆటోయూనియన్ నాయకులు ప్రభాకర్, శ్రీరాములు, మురళి, మద్దిలేటి, ఈశ్వర్, షాలు డప్పుకళాకారులు, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.